TELTEL/12233

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 56 శుక్రవారం, డిసెంబర్ 20 2024 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665

7382566600

# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

/హైదరాబాద్,డిసెంబర్ 19: ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్



లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో

వివరాలు 2లో



# ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు

- ఏ-1గా కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 19: ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ఏ2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ప్రయివేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు ఏసీబీ అధికారులు. కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇటీవల అనుమతించిన సంగతి తెలిసిందే. గవర్నర్ అనుమతితో చర్యలకు కాంగ్రెస్ సర్కార్ ఉపక్రమించింది.

# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

2లో

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : కేటీఆర్

/హైదరాబాద్,డిసెంబర్ 19: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వా ల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయ తీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరఫున సవరణలు ప్రతిపాది స్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట



సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.




# రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

న్యూఢిల్లీ,డిసెంబర్ 19: పార్లమెం ట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపు లాట జరిగింది. రాహుల్ గాంధీ

వివరాలు 2లో

# బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం



- తాము చేసిన అప్పల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
- ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి
- అప్పలపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

హైదరాబాద్,డిసెంబర్ 19: తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్ప లేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశార న్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరు తో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు.

వివరాలు 2లో

# క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



/హైదరాబాద్,డిసెంబర్ 19: కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్య లకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నిం చారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణ ంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

వివరాలు 2లో

# నటుడు మోహన్‌బాబుకు షాక్

- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ



2లో



2లో

# అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి

# అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి



వరంగల్:డిసెంబర్ 19: బలగం సినిమాలో క్లైమాక్స్ లో ఆయన పాడిన పాట కోట్లాది మందిని ఏడిపించిన బలగం మొగిలయ్య ఇకలేరు.కొన్ని రోజులుగా కిడ్నీలు ఫేయిల్యూరై.. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించ దంతో గురువారం తెల్లవా రు,జామున మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు. మొగిలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బలగం డైరక్టర్ వేణు, చిత్ర యూనిట్ తో పాటు ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించింది.తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో విడుద లైన బలగం సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని క్లైమాక్స్ పాటను లో భావోద్వేగ భరి తమైన పాటను ఆలపించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ పాటతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లుగా మొగిలయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు హార్ట్ ప్రాబ్లంతో బాధప డుతున్నారు.ఆయనకు తెలంగాణ ప్రభుత్వం చికిత్స అందిం చింది. హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించారు. ఆ తర్వాత బలగం డైరెక్టర్ వేణుతోపాటు,మెగాస్టార్ చిరంజీవి సైతం ఆయనకు ఆర్థిక సాయం చేశారు.

# రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. **రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు**పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.

# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్ 19: తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. **పది పరీక్షల టైం టేబుల్ ఇదే..**మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్), మార్చి 26(బుధవారం) గణితం, మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్), మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్), ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్, ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1, ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

# క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.

# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్ల భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

# బ్రాహ్మణ వెల్లంల భూసేకరణకు రూ.37 కోట్లు

- క్రమపద్ధతిలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి
- హరీష్ తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి



హైదరాబాద్,డిసెంబర్ 19: బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ.22 కోట్లు విడుదల చేస్తామన్నారు. శాసనసభలో మాట్లాడుతూ..అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు భారాస సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు. ఈ క్రమంలో శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. తొలుత మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నీటి సమస్యపై చెప్పారు. ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగునీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70శాతం పూర్తిచేసిన ప్రాజెక్టును భారాస ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. పదేళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేసినా దీన్ని పూర్తిచేయలేదన్నారు. తమ ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 40లక్షల మంది జీవితాలను కాపాడాలని జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్‌ను కోమటిరెడ్డి కోరారు. సీఎం, మంత్రులు అందరూ తమ జిల్లాకు అండగా నిలబడాలన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని.. లేని సంస్కృతిని తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. 'ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువకాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. మా ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ స్టేజ్-2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించాం. దీనిపై చర్చ పెట్టండి.. ఎవరేం చేశారో చర్చిద్దాం. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే మేం కలగజేసుకోవాల్సి ఉంటుంది. గతంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలోనే మూసీ ఈవిధంగా తయారైంది' అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. హరీశ్‌రావు భారాసకు డిప్యూటీ లీడరా ఎమ్మెల్యేనా?ఏ హోదాతో మాట్లాడుతున్నారు? ఆయనకు ప్రశ్నించే హక్కు లేదు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం.. తెలంగాణ ప్రజలను అవమానపరచడమే. నల్గొండ ప్రజల కడుపులో ఆవేదన ఎలా ఉంటుందో చెప్పాను. డబ్బున్న వాళ్లు హైదరాబాద్ వచ్చారు. లేని వాళ్లు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. భారాస నేతలకు కనికరం లేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం 70 శాతం పూర్తిచేశాం. నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్‌రావు ఒక్కసారీ సొరంగం వద్దకు రాలేదు. ఆయనకు నల్గొండ గురించి, నా గురించి మాట్లాడే హక్కు లేదు' అని అన్నారు.

# మాజీ సిఎస్ సోమేశ్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

- పిలిచిన వెంటనే రాకపోవడంపై ఛైర్మన్ ఆగ్రహం
- కాళేశ్వరంపై సోమేశ్, స్మితలకు ప్రశ్నల వర్షం
- ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదంటూ దాటవేత



/హైదరాబాద్,డిసెంబర్ 19:మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయ్యింది. పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడంపై కమిషన్ ఛైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. తరువాత బ్యారేజ్‌లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు సంధించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు కొనసాగింది. గురువారం రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పనిచేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు వచ్చారు. ఓపెన్ కోర్టులో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్‌ను కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి అఫిడవిట్ తీసుకున్న కమిషన్ ఛైర్మన్.... ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు. అయితే మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. ఇరిగేషన్ సెక్రెటరీగా కొద్ది కాలమే ఉన్నానని.. చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్‌గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టా అని.. నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనా నోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయితే కమిషన్ అడిగేటువంటి ప్రశ్నలకు మాజీ సీఎస్ సూటిగా సమాధానం చెప్పలేదు. సీఎస్‌గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమిషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. అంతకుముందు ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించగా.. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవోల పనిచేసినప్పటికీ తన పాత్ర లిమిటెడ్‌నే అని చెప్పుకొచ్చారు. ఆనాడు నిర్మాణ సమయంలో తప్పిదాలు జరిగితే అందుకు సంబంధించిన సమాచారాన్ని సీఎంకు ఇవ్వడమే తన పని అని తెలిపారు. ఎక్కడైతే ప్రాజెక్టులు, బ్యారేజ్‌ల నిర్మాణం జరిగిందో ఆయా జిల్లాలకు కలెక్టర్లతో కోఆర్డినేట్ చేసుకోవడం, సమాచారం సేకరించడం.. సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు. తన రోల్ చాలా లిమిటెడ్ మాత్ర అనే సమాధానాన్ని కమిషన్‌కు స్మిత సబర్వాల్ చెప్పారు. రెండు రోజుల పాటు కమిషన్ విచారణ పూర్తి అయ్యింది. శుక్రవారం మరికొంత మంది అధికారులను విచారించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులకు కమిషన్ నోటీసులు ఇచ్చి.. విచారణకు పిలిచే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నటుడు మోహన్‌బాబుకు షాక్

- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ



హైదరాబాద్,డిసెంబర్ 19: సినీ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడివేడి వాదనలు జరిగాయి. హత్యాయత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చాలా ప్రభావంతమైన వ్యక్తి కావడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును ప్రతివాది తరపు లాయర్ కోరారు. అరెస్ట్ భయంతో మోహన్‌బాబు దుబాయి పారిపోయారని కోర్టుకు చెప్పగా.. మోహన్‌బాబు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రవి చందర్ తన క్లయింయింట్ దుబాయి పారిపోలేదని తెలిపారు. మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మోహన్‌బాబు ఇక్కడే ఉన్నారనే విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని ఆదేశించారు.

## అనారోగ్య సమస్యలతో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా** భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి.కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించారు. గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ కార్యాలయంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి 8,58,320/-రూపాయల చెక్కును అందజేశారు.భద్రతా విభాగం నుంచి ఎక్స్గ్రేషియా రూపంలో ఈ నగదును వారికి అందజేయడం జరిగిందని తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు కుటుంబ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటూ ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ,ఆర్ఐలు లాల్ బాబు,కృష్ణారావు,జిల్లా కార్యాలయ ఏవో అజ్మీరా మంజ్యా నాయక్,సూపరిండెంట్ సత్యవతి,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.ం

## దుద్దెడలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఆధ్వర్యంలో సర్వే



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..**

పేద ప్రజలకు స్వంతింటిని అందజేయాలని మంచి ఆలోచనతో ఉన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే, అలాగే సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం ప్రకారం దీనిలో భాగంగా గురువారం రోజు దుద్దెడ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మిద్దె భవాని సురేష్, బాకీ రాజశేఖర్, ఆరేపల్లి భాస్కర్, కొమ్ము సుధాకర్, బూర్గుల కనుక రావు, గ్రామ శాఖ అధ్యక్షులు పంజ అఖిల్ యాదవ్, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున మాదిగ, సీనియర్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎండి నూరుద్దీన్, బొజ్జ నరేందర్, ప్రతాప్ రెడ్డి తో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా అఖిల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదలు బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి పేదవాడికి సొంతింటి కలలు నెరవేరుస్తామని ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా ఇప్పుడు అమలు చేయడానికి కార్యచరణ రూపొందిస్తున్నారు, మాట నిలబెట్టుకునే క్రమంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అడుగులు చూస్తుంటే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీ పైన విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవతలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను రూపొందించిందని, లబ్ధిదారులు ఇచ్చిన సమాచారం మేరకు ఈ యాప్ ద్వారా లబ్ధిదారులను గుర్తిస్తుందని దుద్దెడ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వెల్లడించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ చక్రపాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



**మన ప్రజాప్రతినిధి// కొత్తపల్లి డిసెంబర్19** కొడంగల్ నియోజకవర్గం లగచర్ల అంశంలో రైతుల కోసం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పోరాటం చేసిన సందర్భంగా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపారని కొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం రోజు నాంపల్లి కోర్టు బెల్ మంజూరు చేయడం వల్ల మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విడుదల కావడం జరిగిందని కావున మద్దూరు మరియు కొత్తపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకోవడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిపాల్ గౌడ్, రామ్ రెడ్డి, సుల్తాన్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడి మెయిన్ వేతనాలుగా చెల్లించాలని



**మన ప్రజా ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ /19/** అంగన్వాడి టీచర్ గుర్తించిన ప్రభుత్వం మినీ వర్కర్ వేతనాలు చెల్లిస్తున్నారు ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి మినీ వర్కర్లను మెయిన్ వర్కర్ల గుర్తించిన ప్రభుత్వం ఇప్పటివరకు రెండు నెలలు మాత్రమే ఫుల్ వేతనాలు చెల్లించడం జరిగింది మిగతా నెలలకు సంబంధించిన పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఈ ప్రభుత్వం నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అంగన్వాడి టీచర్గా గుర్తించిన ప్రభుత్వం వారి వేతనాల కోతవించడం తీవ్రంగా ఖండించాలన్నారు ఇప్పటికైనా మినీ అంగన్వాడీ టీచర్లకు మెయిన్ వర్కర్ గా వేతనాలు వేయాలని డిమాండ్ హెచ్చరించారు ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేపడతామని అసెంబ్లీ కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మన ప్రజా ప్రతినిధి// కొత్తపల్లి డిసెంబర్19** కొత్తపల్లి మండల కేంద్రంలోని 33/11%ఎజ% సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ పనుల కారణంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కొత్తపల్లి మండల ఏఈ పెద్దకోట్ల బాలరాజ్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పరిసర గ్రామాల రైతులు వినియోగదారులు గమనించి మా సిబ్బందికి సహకరించాలని కోరారు.

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా!

**అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి:- తమ్మినేని వీరభద్రం(సీపీఎం రాష్ట్ర కార్యదర్శి)**

**వాడ వాడలా నిరసన కార్యక్రమాలకు సీపీఎం పిలుపు!**

**దిష్టిబొమ్మ దగ్ధం చేసిన తమ్మినేని"అడ్డుకున్నే యత్నం చేసిన పోలీసులు!**

**అమిత్ షా హెూ %శీ% మంత్రి కు రాజీనామా చేయాలి:- నున్నా నాగేశ్వరరావు(సీపీఎం జిల్లా కార్యదర్శి)**





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 19.** బుధవారం రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ చేసిన మతోన్మాద వ్యాఖ్యలపై సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు.బాబా సాహెబ్ నిర్మించిన రాజ్యాంగ%శీ% ప్రకారం జరిగిన ఎన్నికలలో గెలుపొంది అట్టి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కించపరుస్తూ దేవున్ని ఉచ్చరిస్తే స్వర్గానికి పోతారు పొద్దాక అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయ్యింది అంటూ ప్రతిపక్ష నేతలను ఉద్దేశిస్తూ అమిత్ షా వ్యాఖ్యానం చేయడ%శీ% భారత దేశ ప్రజలను అవమానించడమే అవుతుందని తక్షణమే బేష రతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వీరభద్రం సత్తుపల్లి పట్టణంలోని సిద్దారం రోడ్ లో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలు ఎదుట ప్రధాన రహదారిపై ఖమ్మం జిల్లా సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకో లో పాల్గొని డిమాండ్ చేశారు.నేటి నుండి వాడ వాడలా పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేయాలని తమ్మినేని పిలుపునిచ్చారు.అనంతరం అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.అదే సందర్భంలో పోలీసులు అడ్డుకున్నే యత్నం చేశారు.అనంతరం అమిత్ షా తక్షణమే హెూం మంత్రి పదవి కు రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర,జిల్లా నేతలు అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి సహాయం చేసిన బెంద్రం తిరుపతిరెడ్డి



**మన ప్రజా ప్రతినిధి/మానకొండూర్ తేదీ 19 డిసెంబర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని జవారిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం తిప్పరవేణి అందయ్యా - రాజవ్వ పుత్రిక లావణ్య - శ్రీకాంత్ వివాహనికి 10000 రూపాయల విలువ గలిగిన టేకు మంచాలను అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు సహాయం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డీ గాజేందర్ రేడ్డి, గౌరవేణి శ్రీకాంత్, మేరుగు రాజు, జెట్టి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్నం

**మేయర్ శాంతి కోటేష్ , డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** పార్లమెంటులో చర్చల సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవహేళన చేస్తూ వారిని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మేయర్ శాంతి కోటేశ్వర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త లతో కలిసి దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రసాదించిన అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, శారద మనోహర్ రెడ్డి, కుతాడి సాయికుమార్, బల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు కొత్తకొండ వేణు, భాస్కర్, బూడిద వెంకటేష్, మిట్టు, గండి సునీత, సుగుణ, లతా, ధనమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలతో జీవితం దుర్భరం,సరదాగా ప్రారంభమై సర్వనాశనం చేస్తున్నాయి:విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 18.**చెడు వ్యసనాలు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత పక్కదారి పట్టిస్తాయనిమహిళ శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సోనీ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లి విశ్వ శాంతి స్కూలు, టాలెంట్ స్కూల్, మెరాకిల్ మైండ్స్ పాఠశాలలో "చిన్నారులతో ముచ్చట్లు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలపై అవగాహన కల్పించారు. ప్రముఖంగా ఆడపిల్లల్లో శరీర మార్పులతో పాటు మానసిక ఎదుగుదల పెంపొందించేలా మంచి స్పర్శ-చెడు స్పర్శ అంశంపై తాము ఎలా వ్యవహరించాలి?. ఎదుటివారి దుర్బుద్ధిని గ్రహించే విషయంపై తర్ఫీదు ఇచ్చారు. మారకద్రవ్యాల వినియోగం వలన అనర్థాలను వివరించారు. ఇంటర్నెట్లో అశ్లీల దృశ్యాలపై పిల్లలు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.మితిమీరిన సెల్ ఫోన్ వినియోగం వలన కలుగుతున్న అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి అనిత, ఆయా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నామకరణ కార్యక్రమం లో పాల్గొన్న డాన్ శ్రీనివాస్ మీడియా బృంద సభ్యులు




**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 19-12-2024,**

మెదక్ జిల్లా చేగుంట మండల్ పట్టణ కేంద్రం లో వాస్తవ తెలంగాణ పత్రిక రిపోర్టర్ సోమా ప్రవీణ్ కుమార్తె నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట డాన్ శ్రీనివాస్ మీడియా మిత్ర బృందం సభ్యులు, అనంతరం ప్రవీణ్ కుమార్తెను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు ఈ కార్యక్రమంలో డాన్ శ్రీనివాస్ మీడియా బృందం ప్రెసిడెంట్ శ్రీనివాస్, (తెలంగాణ పత్రిక ), అన్నం మహేష్ (ఆంధ్ర ప్రభ ), మొజామిల్ (ప్రజా ప్రతినిది ), మియాపూరం రాజు (దృశ్యం ), ఎలక్ట్రానిక్ మీడియా,చిక్కుడు మహేష్ కుమార్,( 95) ఎలక్ట్రానిక్ మీడియా,సోమా వెంకటేష్( శ్రావ్య) ఎలక్ట్రానిక్ మీడియా, తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా ను మంత్రివర్గం నుంచి తొలగించాలి

### సిపిఐ ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక** )భారతీయుల ఆరాధ్య దైవం అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గ పదవి నుంచి తొలగించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా నల్ల చొక్కా ధరించి నేరేడుచర్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కొందరికి అంబేద్కర్ అంటే నచ్చకపోవచ్చు అని కానీ ప్రస్తుతం స్వాతంత్ర స్వేచ్ఛ వాయువుల పీలుస్తున్న ప్రతి భారతీయుడి ఆరాధ్య దైవం అని అంబేద్కర్ పేరు పలికేందుకు ప్రతి ఒక్కరి హృదయం ఎంతో గర్వంతో ఉప్పొంగుతుందని ఆయన అన్నారు. సాక్షాత్తు దేశానికి కేంద్ర హెూ%శీ%శాఖ మంత్రి అయ్యుండి సోయి



లేకుండా "ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదేపదే స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా అని అని " వ్యాఖ్యానించడం ఆయన మూర?త్వానికి పరాకాష్టఅని ఆయన అన్నారు దీనిని బట్టి యావత్తు భారత ప్రజలు అర్థం చేసుకోవలసిన అంశం ఏమిటంటే బిజెపి వారు పచ్చి అంబేద్కర్ వ్యతిరేకులు అని అంబేద్కర్ పేరు ఎత్తడమేవారు నా మోషీగా భావిస్తున్నారని ఇలాంటి మతోన్మాదులకు ఓట్లు వేసి నందుకు ప్రజలు సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మాల మహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమరాజు వెంకట్, ఎమ్మార్పీఎస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు రాజేష్ ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ వనపట్ల శోభ వాసా చైతన్య కొదమగుండ్ల నాగరాజు పత్తిపాటి రమేష్ పాల్గొన్నారు

## బెజవాడ పిచ్చమ్మకు బీసీ హక్కుల సాధన సమితి ఘన నివాళి



**బేతవోలుబీ(మన ప్రజాప్రతిని దినపత్రిక )** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన బెజవాడ పిచ్చమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాతృమూర్తి అయిన బెజవాడ పిచ్చమ్మ తన యావత్ జీవితాన్ని ఆదర్శవంతంగా గడిపారని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సమస్యల పట్ల నిత్యం స్పందించే వారని ఆయన గుర్తు చేశారు తన కుమారులను సమాజ సేవకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారని ఒక కుమారుడు జిల్లా సిపిఐ నాయకుడు కాగా కుమారుడు ఉన్నత విద్యను అభ్యసించి వైద్య వృత్తిలో స్థిరపడ్డారని ఆ విధంగా తోటి మహిళలకు ఆదర్శవంతంగా గెలిచారని ఆయన కొనియాడారు నివాళులు అర్పించిన వారిలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ నాయకులు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ బీసీ నాయకులు నటరాజు, కాసాని నాగేంద్ర పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న పవన్ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్.....



**ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎల్బీనగర్ నియోజకవర్గం......**
డబ్బు ముఖ్యం కాదు మానవ ప్రాణాలు ముఖ్యం అంటూ అతితక్కువ ఖర్చుతో సూర్యాపేట జిల్లా వాసులు రావుల నరేష్ కాలుకి ప్లాస్టిక్ సర్జరీ చేసిన శాలిగౌరారం మండలం తుడిమిడి గ్రామ ముద్దుబిడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లా పీడిత ప్రజల ఆశాకిరణం పవన్ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్థో పెడిక్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఈ విధంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్నాడు.....ద

## ముస్లిం మహిళ వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 19**
మెదక్ జిల్లా చేగుంట మండల పట్టణ కేంద్రనికి చెందిన ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన మహమ్మద్ మౌలానా వారి మనమరాలు వివాహానికి చేగుంట మండల, పట్టణ సర్పంచ్ పోరం అధ్యక్షులు మంచు కట్ల శ్రీనివాస్ 50కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రం లో ప్రతి పెద ప్రజలకు ఎలాంటి అపదా వచ్చిన నేను మీ కుటుంబ సభ్యునిక ఒకనిగా ఉంటూ మీకు ఎప్పుడైనా, ఇలాంటి సందర్భమైన మీకు సహాయ సహకారం అందిస్తానని నేను ఉన్నానని ప్రజలకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మురారి, రవి, నజీర్, షాదుల్లహ, సురేష్, తదితరులు పాల్గొన్నారుద

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ



**ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం...**
శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు తాటిపాముల నరేష్ (మోష)వివాహం మండలంలో సియంఆర్ (%జవీ=% )గార్డెన్ లో జరిగిన నరేష్ (మోష)శృతిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసాను... ఈ పెళ్లి వేడుకుల్లో పాల్గొన్న...ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ బుడిగె శ్రీనివాస్,నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాకీ వెంకటయ్య మాజీ సర్పంచ్ గుండ్ల వెంకన్న, భద్రయ్య, శ్రీను,కారుపాటి అంబేద్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఎవరిదీ పాపం..? భద్రాద్రి కొత్తగూడెం శ్మశానవాటికలో పసికందు.!

**హైదరాబాద్ :** ఇది కలికాలం పుణ్యమా..? కనీస కనికరమే మటు మాయమైందా..? అన్నట్లుగా అమానవీయ ఘటనలు చోటుచేసుకుంటున్న తీరు విస్మయం కలిగిస్తోంది. పేగు తెంచుకు పుట్టిన నెత్తుటి ముద్దను గంటలైనా గడవకముందే మట్టిలో కలిపేసేందుకు తెగించిందో కనికరంలేని అమ్మ. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని న్యూ గుల్లగూడెంలోని శ్మశాన వాటికలో కళ్ళు కూడా సరిగా తెరవని నవజాత శిశువు దర్శనమివ్వడం స్థానికులను నిర్ఘాంతపరిచింది. గేటు వేసి ఉన్న శ్మశాన వాటికలో నుంచి ఏడుపు వినిపిస్తుండటాన్ని గమనించిన స్థానికులు అటుగా వెళ్లి చూశారు. దీంతో వారికి పురిటి వాసనైనాపోని నవజాత శిశువు తారసపడింది. వెంటనే స్థానికంగా ఉండే రాజకీయ పెద్దలకు ఈ కబురుని చేరవేశారు. స్పందించిన సదరు నాయకులు త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో క్షణాల్లో స్పందించిన పోలీసులు ఆ నవజాత శిశువు వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువును బాలుడిగా గుర్తించారు. అనంతరం



రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించి కావాల్సిన తక్షణ వైద్యం అందించారు. శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని నిర్ధారించుకున్న అనంతరం సీడీపీఓ ఆధ్వర్యంలో భద్రాచలంలోని శిశు సంరక్షణ గృహానికి తరలించారు.భారమైందో, బాధ్యత మరిచిందో..?

రక్త మాంసాలు ప్రోదు చేసి నవ మాసాలు మోసి పురిటి నొప్పులను అధిగమించి మరీ శిశువుకు జన్మనిచ్చిన తల్లి ఆ బిడ్డను భారం అనుకుందో, బాధ్యత మరిచిందో తెలియదు కానీ గంటల వయసున్న పసి గుడ్డును కర్కశంగా శ్మశాన వాటికలో వదిలి వెళ్ళిపోయింది. కొత్తగూడెంలో ఈ హృదయ విదారక ఘటన చర్చనీయాంశంగా మారింది. పేగు తెంచుకు పుట్టిన బిడ్డ అనే కనికరమైనా లేకుండా శ్మశానవాటికలో వదిలి వెళ్లిన వైనాన్ని తలచుకొని స్థానికులు కంటతడి పెడుతున్నారు. ఎలాంటి దుర్భర పరిస్థితులు ఎదురైనా తల్లి తన పిల్లల పోషణ కోసం నూటికి నూరు పాళ్ళు శ్రమిస్తుంది. కానీ ఈ తల్లి తన శిశువు పోషణ భారం అనుకుందో..? లేక బాధ్యత మరిచిందో కానీ స్మశాన వాసి శివుడి చెంతకు చేర్చి చేతులు దులుపుకుందని కొందరు మండిపడుతున్నారు. శ్మశానంలో లభ్యమైన ఈ నవజాత శిశువుని ఎవరు వదిలి వెళ్లిపోయారు..? కారకులు ఎవరై ఉంటారు..? అనే అంశాలపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.


# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు..



**హైదరాబాద్ :** తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల అయ్యింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఇంగ్లీష్, 26న మ్యాథ్స్ పరీక్ష జరగనుంది. మార్చి 28న ఫిజిక్స్, 29న బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్ష జరగనుంది.ఉత్తమ ఫలితాల కోసం..పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో.. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. పరీక్షలకు మూడు నెలల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో.. విద్యార్థులకు సెలబస్ పూర్తి, పరీక్షల సన్నద్ధత, విద్యాశాఖ ప్రణాళిక తదితర అంశాలపై అధికారులు ఫోకస్ పెడుతున్నారు.స్పెషల్ ఫోకస్..విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే సిలబస్‌పై ప్రత్యేక దృష్టి సారించామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. విద్యాశాఖ కార్యాచరణ ప్రకారం 95 శాతం సిలబస్ పూర్తయ్యిందని.. డిసెంబరు 31 వరకు మొత్తం సిలబస్ పూర్తవుతుందని అంటున్నారు. జనవరి, ఫిబ్రవరిలో ప్రిపరేషన్, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని చెబుతున్నారు.సబ్జెక్టుల వారీగా..టెన్త్ విద్యార్థులకు రెగ్యులర్ తరగతులతో పాటు నవంబరు నుంచి ఉదయం పూట ఒక గంటపాటు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జనవరి 2 నుంచి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఒక గంట పాటు ప్రత్యేక తరగతులకు ప్రణాళిక రూపొందించారు. వారం చివరన స్లిప్ టెస్టులు నిర్వహించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.బాధ్యత వారిదే..స్కూళ్లలో విద్యా ర్థుల సంఖ్యకు అనుగుణంగా.. సబ్జెక్టు ఉపాధ్యాయులను సెప్టెంబరు నెలలోనే సర్దుబాటు చేశారు. పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా టీచర్లను నియమించారు. ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా కార్యాచరణ రూపొందించామని విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. అటు ఫలితాలపై పూర్తిగా ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలని ఇటీవల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఫలితాల మెరుగుదలకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో తరచూ సమావేశాలు నిర్వహించి జిల్లా అధికారులు చేస్తున్నారు.

# క్రిస్మస్, సంక్రాంతి సీజన్.. ఇంటికి తాళం వేసి ఊరెళ్తున్నారా.. అయితే ఈ 7 జాగ్రత్తలు మర్చిపోవద్దు!

**హైదరాబాద్ :** రాబోయే క్రిస్మస్, సంక్రాంతి పండగల సందర్భంగా.. చాలామంది దూర ప్రాంతాలకు వెళ్తారు. ఇంటికి తాళం వేశాం కదా అని ధైర్యంగా ఉంటారు. కానీ.. ఇటీవల తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దొంగలు రెచ్చిపోతున్నారు. ఇళ్లను గుల్ల చేస్తున్నారు. పగలు పక్కాగ రెక్కీ నిర్వహించి.. రాత్రి సమయంలో దోచేస్తున్నారు. తీరా ఇంటికి వచ్చేదాకా అసలు దొంగతనం జరిగిన విషయం తెలియదు.చోరీ జరిగాక.. పోలీసులకు ఫిర్యాదు చేయడం, వారు దర్యాప్తు చేయడం, దొంగల కోసం గాలించడం చాలా పెద్ద ప్రాసెస్. చోరీకి గురైన సొమ్ము దొరుకుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. అందుకే తెలంగాణ పోలీసులు ప్రజలకు, ముఖ్యంగా ఊరెళ్లే వారికి కీలక సూచనలు చేశారు. 7 జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.7 జాగ్రత్తలు..1.ఇంటికి, ఇంటిగేటుకు తాళం వేసి దూర ప్రాంతాలకు వెళ్లవద్దు. ఒకవేళ అత్యవసర పరిస్థితిలో వెళ్లినా సమీప బంధువులను, తెలిసిన మిత్రులను ఇంటి దగ్గర పడుకొనే విధంగా చూసుకోవాలి.2.ఒకవేళ తాళం వేయాల్సిన



పరిస్థితి ఏర్పడితే.. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకి కనపడే విధంగా గేట్‌కి, మెయిన్ డోర్‌కి వేయకూడదు. గేట్ బయట నుండి కాకుండా లోపల నుండి, మెయిన్ డోర్ కాకుండా పక్క డోర్లకు తాళం వేసుకోవాలి. తాళం కనపడకుండా డోర్ కర్టెన్‌తో కవర్ చేసే విధంగా చూసుకోవాలి.3.ఎట్టి పరిస్థితుల్లోనూ విలువైన వస్తువులను.. బంగారు, వెండి ఆభరణాలను, నగదును బీరువాలో పెట్టకూడదు. తప్పనిసరిగా బ్యాంక్ లాకర్లో భద్రపరచుకోవాలి.4.రాత్రి సమయంలో ఇంట్లో వెలుతురు ఉండేటట్లు ఏదైనా రూంలో లైట్ వేసి ఉంచాలి.5.తప్పనిసరి ఊరికి వెళ్తే.. ఇంటి పక్కన వారికి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలి. పోలీస్ స్టేషన్లో తెలియజేస్తే.. రాత్రి గస్తీ తిరిగే సిబ్బంది ప్రత్యేకంగా నిఘా ఉంచుతారు.6. ఫోన్లో నోటిఫికేషన్ వచ్చేటువంటి సీసీటీవీ కెమెరాలను ఇంటికి అమర్చుకోవాలి. ఇంటి బయటకు నాలుగు దిక్కులా రోడ్డు కవర్ అయ్యే విధంగా కమ్యూనిటీ, నేను సైతం కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.7.ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానితులు మీ ఇంటి చుట్టుపక్కల, కాలనీలో తిరుగితే.. వెంటనే డయల్ 100 కి గాని, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు గాని సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ ఈ సూచనలు పాటిస్తూ.. సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఊపందుకున్న పైరవీలు!

**హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది.ఇక్కడిదాకా బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ.. తమవారి కోసం పైరవీలు చేస్తున్నారు.కమిటీలు ఎలా..ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కమిటీల ఏర్పాటు పూర్తయ్యింది. కానీ.. అసలు సమస్య ఇక్కడే వచ్చింది. గ్రామాల విషయం పక్కనబెడితే..




పట్టణాల్లో ఈ కమిటీలో కౌన్సిలర్లు, కార్పోరేటర్లు కీలకంగా మారారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే చాలామంది కౌన్సిలర్లుగా ఉన్నారు. కొన్నిచోట్ల బీజేపీ వారు ఉన్నారు. కమిటీల్లో వారు ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారిపై పైచేయి సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.మీకిన్ని.. మాకిన్ని..కొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. అలాంటి చోట కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు కాంప్రమైజ్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. తాను కౌన్సిలర్ కాబట్టి.. తమ అనుచరులకు కొన్ని, అధికారం మీది కాబట్టి మీకు కొన్ని అని ఇండ్లను పంచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. తొలి దశలో తక్కువ ఇండ్లు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఇండ్ల కోసం నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.కలెక్టర్ వద్దకు పంచాయితీ..చాలాచోట్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సమస్యగా మారబోతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కమిటీల ఏర్పాటు విషయంలోనే గొడవలు అయ్యాయి. కాంగ్రెస్ కాకుండా వేరే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు కమిటీల్లో చోటు ఇవ్వడంపై ఘర్షణలు జరిగాయి. అలాంటి పంచాయితీలు కలెక్టర్ల దగ్గరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కమిటీలు ఏర్పాటు చేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.యాప్ ద్వారా సర్వే..ఇప్పటికే అన్ని జిల్లాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. 30 - 35 ప్రశ్నల ఆధారంగా వివరాలను సేకరించి.. ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తున్నారు. అన్ని కోణాల్లో వివరాలను క్రోడీకరించి అసలైన అర్హులకే స్కీమ్ ను వర్తింపజేయనున్నారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. గ్యారెంటీ పథకాల కోసం మొత్తం అందాయి.